# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 29 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 269 పేజీలు 08 వెల : 6/-


## సర్కారు అరాచకాలను ఎండగడతాం



### మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారమని ప్రజా సందేశం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో హాజరై కేసీఆర్ నాయకత్వంపై అచంచల విశ్వాసాన్ని ప్రకటించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను మరింత ఎండగడతామని కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్ సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో సోమవారం హైదరాబాద్ నుంచి కేటీఆర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజా బలాన్ని ఈ సభ నిరూపించిందని, దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద బహిరంగ సభల్లో ఒకటిగా ఈ రజతోత్సవ సభ నిలుస్తుందన్నారు. మళ్లీ అధికారం చేపట్టేది బీఆర్ఎస్సేనని లక్షలాది మంది సందేశ మిచ్చారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ నక్సలైట్‌గా ప్రజా సమస్యలపై పోరాడిన మంత్రి సీతక్క.. రేవంత్‌రెడ్డి చెబితే మాజీ సీఎం కేసీఆర్‌ను ఎలా తిడతారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు.

## అభద్రతా భావంలో కేసీఆర్..

- ఖజానా ఖాళీ చేసింది ఆయనే..
- ఉల్టా మాపై విమర్శలా? : మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్
- ప్రజల్లోకి వెళ్లి పథకాలపై ప్రచారం చేయాలంటూ ఎమ్మెల్యేలకు సూచన



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర అభద్రతా భావంలో ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. అందుకే ఎల్కతుర్తిలో నిర్వహించిన సభలో ఆయన అక్కసుతో కూడిన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టత కొరవడిందనీ, పస లేదని అన్నారు. పిల్లగాళ్లకు (కేటీఆర్, హరీశ్) ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోందంటూ కేసీఆర్ మాట్లాడారనీ, అలాంటప్పుడు వారినెందుకు అసెంబ్లీకి పంపుతున్నారు ? మీరే రావచ్చు కదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య గ్యాప్ ఉందంటూ వ్యాఖ్యానించటం హాస్యాస్పదమ న్నారు. తమద్దరి మధ్య ఎంతటి అనుబంధముందో అందరికీ తెలుసునని వివరించారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాలో ప్రతినిధులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పదేండ్లపాటు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసింది, ప్రజాధనాన్ని దుర్వినియోగం, దుబారా చేసింది కేసీఆరేనని ఆయన దుయ్యబట్టారు. అదే కేసీఆర్ ఇప్పుడు తమపైనా, తమ ప్రభుత్వంపైనా నిందలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను ఇప్పుడు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఆయనతోపాటు ప్రధాని మోడీ తమ అవసరాన్నిబట్టి రోజుకో మాట మారుస్తారని ఎద్దేవా చేశారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇందిరా గాంధీ లాంటి నాయకులు ప్రధానిగా రావాలని సీఎం ఆకాంక్షించారు. గతంలో ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఆమె సొంతమన్నారు. ప్రపంచలో ఇందిరకు మించిన యోధురాలు లేదని కితాబిచ్చారు. తాను ఎవర్నీ నమ్మించాల్సిన అవసరం లేదని రేవంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం తెచ్చినన్ని పథకాలు మరే రాష్ట్రంలోనూ లేవని చెప్పారు. ఎన్నికలకు ఇంకా ఆర్నెల్ల

## మావోయిస్టులతో చర్చల కోసం కమిటీ



### మాజీ మంత్రి జానారెడ్డితో సీఎం భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేందు కు కమిటీ ఏర్పాటు చేస్తామని సీఎం ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. దానిలో భాగంగా మాజీ హోంశాఖ మంత్రి కే.జానారెడ్డితో ఆయన భేటీ అయ్యారు. సోమవారం నాడాయన మాజీ మంత్రి జానారెడ్డి ఇంటికి వెళ్లారు. ఆయన వెంట ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు కూడా ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో నక్సలైట్లతో శాంతి చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఆ సమయంలో జానారెడ్డి హోంమంత్రిగా ఉన్నారు. చర్చల ప్రక్రియలో కీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆయన అనుభవాలు తెలుసుకోవడంతో పాటు, ఇప్పుడు ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యాచరణ పైనా చర్చించారు. దానికంటే ముందు కాంగ్రెస్‌పార్టీతో చర్చించాల్సి ఉందని సీఎం చెప్పారు. ఈ బాధ్యతను సీనియర్ నాయకులు జానారెడ్డి, కే.కేశవరావు చేపడతారని తెలిపారు. ఆదివారం శాంతి చర్చల కమిటీ ప్రతినిధులు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, దుర్గా ప్రసాద్, జంపన్న, రవి చందర్ తదితరులు సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం దీన్ని సామాజిక సమస్యగా చూస్తుందే తప్ప, శాంతి భద్రతల సమస్యగా చూడబోదని సీఎం వారికి స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి జానారెడ్డితో సీఎం భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లో గాలింపు చర్యలు చేపట్టింది. కేంద్ర భద్రతా బలగాలు కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వారితో శాంతి చర్చలు జరపాలని పౌరసంఘాలు, వామపక్ష రాజకీయపార్టీలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

## 71 మందికి పద్మ పురస్కారాల అందజేత

- నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్.. బాలయ్యకు పద్మభూషణ్
- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ప్రదానం
- పురస్కారాలు అందుకున్న నలుగురు తెలుగువారు
- మాడుగుల నాగఫణిశర్మ, అప్పారావుకు పద్మశ్రీ
- రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం.. పురస్కారాలు అందుకున్న నలుగురు తెలుగువారు



న్యూఢిల్లీ : పద్మ పురస్కారాల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో కనులవిందుగా జరిగింది. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 139 మందికి పద్మవిభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. వారిలో 71 మందికి సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాలను ప్రదానం చేశారు. మిగిలిన వారికి త్వరలోనే అందజేయనున్నారు. ప్రముఖ వైద్యుడు దువ్వూరు నాగేశ్వర్‌రెడ్డి పద్మవిభూషణ్, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాలను అందుకోగా.. సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ, కళారంగంలో మిరియాల అప్పారావు పద్మశ్రీ పురస్కారాలను స్వీకరించారు. మొత్తం ఏడుగురు తెలుగువారికి ఈ ఏడాది పద్మ పురస్కారాలు లభించగా వారిలో తొలివిడత నలుగురు అవార్డులను అందుకున్నారు. ఐదు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్న ప్రముఖ సినీనటుడు, రాజకీయనాయకుడిగా బాలకృష్ణను ప్రశంసాపత్రంలో పేర్కొనగా.. డి.నాగేశ్వర్‌రెడ్డిని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు అని, వైద్య పరిశోధనలో అనేక విజయాలు సాధించిన వైద్యుడు అని కొనియాడారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, పౌర విమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు కేంద్ర మంత్రులు

## నాశనం చేసింది బిఆర్ఎస్సే

- కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించడం విడ్డూరం
- పదేళ్లలో లక్ష కోట్లు దోచుకుతిన్నారు
- విరుచుకుపడిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- నాడుసోనియాకు పాదాభివందనం చేసి నేడు విమర్శలా?: కోమటిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కెసిఆర్)పై మంత్రులు ఫైర్ అయ్యారు. పదేళ్ళు అధికారం అనుభవించడం.. కుటుంబపాలనతో తెలంగాణను సర్వనాశనం చేసింది బిఆర్ఎస్ పార్టీయేనని మండిపడ్డారు. లక్షలకోట్లు దోచుకుతిని తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ విలన్‌గా అన్నట్లు చిత్రీకరించడం విడ్డూరంగా ఉందని విరుచుకుపడ్డారు. నల్లగొండ నియోజకవర్గంలోని కంచనపల్లి, బక్కతాయికుంట, నర్సింగ్‌భట్ల, పొనుగోడు ప్రాంతాల్లో రూ.44 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకాలు.. నల్లగొండ కలెక్టరేట్‌లో అదనపు భవనాల సముదాయాలకు నీటిపారుదల, పౌర, ఆహార సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవా రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడు తూ.. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మా ట్లాడిన తీరుపై మండిపడ్డారు. రూ.1.81 లక్షల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రాజెక్టులు నిర్మించి ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని చెప్పారు. లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలో కట్టడం.. కూలడం జరిగిందన్న విషయం మరిచిపోవద్దని గుర్తుచేశారు. కృష్ణానీటి పంపకాల్లో ఆంధ్రకు మద్దతు తెలిపి తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. కెసిఆర్ హయాంలో ఉమ్మడినల్లగొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడంతో పాటు ఎస్ఎల్‌బిసిని పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దేవత సోనియా అని నిండు అసెంబ్లీలో మాట్లాడటం.. కుటుంబంతో సహా ఢిల్లీ వెళ్ళి ఆమె కాళ్ళుమొక్కి వచ్చిన కెసిఆర్ ఈరోజు తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని విడ్డూరంగా ఉందన్నారు. కెసిఆర్‌ది నోరా? డ్రైనేజీ మోరా? నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'పదేళ్ళలో లక్షల కోట్లు దోచుకున్నరు.. విదేశాల్లో దాచుకున్నరు.. అని బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. రజతోత్సవ సభలో మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెప్పాలన్నారు.

TIMES OF VARTHA (29-04-2025)MADDK_times of varha main (13-2).qxd 4/29/2025 6:58 AM Page 2



## సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు పలు సమస్యలతో బాధపడుతున్నారని,వారి సమస్యల పరిష్కారమయ్యేలా చూడాలని సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కోరారు. ఈ మేరకు సోమవారం సెక్యూరిటీ సిబ్బంది పట్టణంలోని సింగరేణి ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సభ్యుడు కే జగన్నాథ చారి, నాయకులు వేణు, జంగా శ్రీనివాస్,ఎస్ అండ్ పిసి పిట్ కార్యదర్శి కేఆర్ సంపత్, నాయకుడు కారుకూరి తిరుపతి,అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సిహెచ్ మురళి,పిట్ కమిటీ సభ్యులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన సిఎంఓ కిరణ్ రాజ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్పోరేట్ చీఫ్ మెడికల్ అధికారి(సిఎంఓ)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ రాజ్ కుమార్ సోమవారం మొట్టమొదటిసారిగా ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఆయనకు ఏరియా జిఎం జి దేవేందర్ ఘన స్వాగతం పలికి,మొక్కను బహుకరించి,శాలువాతో ఘనంగా సన్మానించి,ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకట రమణ,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా స్టోర్స్ ఈ అండ్ ఎం డిజిఎం ఎస్ సురేష్,ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి, ఏరియా వర్క్ షాప్ డివైఎస్ఈ నరేష్ పాల్గొన్నారు.

## రైతుకు హక్కుల భరోసా భూ భారతి..

### ఆర్థిక భరోసా ధాన్యం కొనుగోలు

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం రైతులకు వారి హక్కుల భరోసా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో కల్పిస్తుండగా, ఆర్థిక భరోసాను ధాన్యం కొనుగోలుతో కల్పిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటికి 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 85 కేంద్రాలతో 17019.320 టన్నుల ధాన్యాన్ని 2038 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 97 లక్షల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని శుభ్రం చేసి, కొనుగోలు కేంద్రాల వద్దకు సూచించిన మార్గదర్శకాల ప్రకారం తీసుకుని రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటికే 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, 85 కేంద్రాల్లో 17019 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు జియో ట్యాగింగ్ సైతం పూర్తి స్థాయిలో ముగించుకుని, నడుస్తున్న విషయం తెలిసిందే అని, ఈ పరిస్థితుల్లో డిసిఎంఎస్ ఈ రబీలో వుండవని గమనించాలని సూచించారు.

## రవీంద్ర భారతిలో ఆకట్టుకున్న భరత నాట్య ప్రదర్శన




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ఆదివారం రవీంద్ర భారతిలో నాట్య గురు గౌతమి శిష్యులు గౌతమి నృత్యాలయం తరుపున మధుర రసానుభూత మార్గం భరతనాట్య ప్రదర్శన చేశారు ఈ మధుర రసానుభూత మార్గం నాట్య ప్రదర్శన వీక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి గౌరవ శ్రీ వేణు గోపాలచారి వచ్చి గౌతమి నృత్యా లయ్ సభ్యులను అభినందించడం జరింగింది. ఈ కార్యక్రమంలో మన చిన్నగూడూరు నివాసి గాడిపెల్లి శ్రీను సునితల కూతురు గాడిపెల్లి రష్మిక ప్రదర్శనలో పాలుగొని మంచి ప్రదర్శన ప్రదర్శిం చడం జరిగిందీ. ప్రత్యేక అతిథిగా వచ్చిన వేణుగోపాలచారి వీరిని అభినందించడం జరిగిందీ.

# భూభారతి చట్టంతో భూవివాదాలకు చెల్లుచీటీ...

### సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు అవకాశం....కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్





రైతు ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం రెంజల్, ఎడపల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ, 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు.

ధరణిలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. దీంతో హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల వరకు పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు లభిస్తోందని, హైకోర్టు స్టే తొలగిన మీదట ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. భూ వివాదాలు, ఆక్రమణలకు తావు లేకుండా భూ కమతాలకు ఆధార్ తరహాలోనే భూదార్ నెంబర్ ను కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగు తుందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాదీ భూముల వివరాలతో కూడిన రికార్డులను కూడా నిర్వహిస్తారని తెలిపారు. భూముల రికార్డులకు సంబంధించి ఏవైనా పొరపాట్లు ఉంటే, రైతులు ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలంలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు భూభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం అందజేశామని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 11వ వేజ్ బోర్డు ప్రకారం పెన్షన్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు పదవ వేతన సంఘం సిఫారసుల ప్రకారమే అతి తక్కువ పెన్షన్లు చెల్లిస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం వెంటనే స్పందించి, 11వ వేజ్ బోర్డ్ ప్రకారం రిటైర్డ్ కార్మికులకు పెన్షన్లు అందజేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి రిటైర్డ్ కార్మికునికి కనీసం పెన్షన్ పది వేల రూపాయలకు తక్కువ కాకుండా కనీస పెన్షన్ అందజేసేందుకు కృషి చేస్తున్న పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు సింగరేణిలో మిగిలిపోయిన క్వార్టర్లను కేటాయించాలని, ఇల్లు లేని వారికి సొంతిళ్లు కల నెరవేర్చుకోవడానికి 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జక్కం రాజన్న, శనిగారపు రాజేష్, కోశాధికారి ఆసం కొమురన్న, చీఫ్ ఆర్గనైజర్ నాయిని శంకర్, సంయుక్త కార్యదర్శి పోలు సంపత్, నాయకులు ఎండి ఖలీల్, పి పీరయ్య, జెట్టి రవి, తులసి రామ్, సలహాదారులు కంబాల రాజనర్సు, తుంగపిండి శంకర్, కాల్వల లచ్చన్న లు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరం నాయక్ పిలుపు

### మే డే పోస్టర్లు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సోమవారం రోజు మేడే జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించరు. మేడే పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. పని గంటలు తగ్గించుకోవడం కోసం చికాగో నగరంలో సాగిన పోరాటంలో అనేకమంది కార్మికులు కర్షకులు అసువులు బాషారని ఆ పోరాటంలో నేలకు వరిగారని అన్నారు. 24 గంటల నుంచి 8 గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు అటువంటి మహాతరమైన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ఈనాడు తెలియకుండానే రోజుకు 16 గంటల పని కార్మికులతో ఖర్చులతో చేయించుకుంటున్నారని అన్నారు. నేటి యువత పోరాటంలోకి రానీయకుండా బూర్జువా భూస్వామ్య నాయకులు యువతకు జల్సాలు చూపించి పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. నునుగు మీసాల వయసులోనే యువత యాక్సిడెంట్ రూపంలో ఆత్మహత్యల రూపంలో చనిపోతున్నారని అన్నారు. అటువంటి జల్సాలకు గంజాయి మత్తు పానీయాలు అలవాటు చేయించి దేశాన్ని సర్వనాశనం చేసే విధంగా ఇప్పటి నాయకులు ప్రోత్సహిస్తున్నారు తప్ప మరొకటి కాదన్నారు సిపిఎం గా పిలుపునిచ్చేది ఏందంటే విద్యార్థులు ఎస్ఎఫ్ఐ లో చేరండి యువకులు డివైఎఫ్ఐ లో చేరండి పోరాట నాయకులు సిపిఎం లో చేరాలని అన్నారు లేకపోతే భవిష్యత్తు దేశ భవిష్యత్తు మంటలు కలిసే విధంగా ఈ పాలకులు ఉసిగొలుపుతున్నారని అన్నారు పాలకుల కడుపు నిండితే చాలు వాళ్లు కోట్లు సంపాదించుకుంటారు. ఈరోజు యువతను ఆగం పట్టిస్తున్నారు ఇది దేశానికి మంచిది కాదు ప్రతి ఒక్క తల్లితండ్రులు గుర్తించాలని అన్నారు. పిల్లలను కాపాడుకోవడం కోసం తల్లిదండ్రుల వంతు కూడా ఉంది అని అన్నారు రాబోయే రోజుల్లో ఎర్రజెండాని దేశ దిక్సూచిగా నిలబడ పోతుందని అన్నారు. ఈరోజు భూములు సాధించుకున్న హక్కులు సాధించుకున్న ఉద్యోగాలు



పెంచుకున్న జీతాలు పెంచుకున్న అడవి భూములు సాధించుకున్న ఒక పోరాటంతోనే సాధ్యమైంది తప్ప మరొకటి కాదు ఇది జనం గుర్తించాలి జనం పోరాటంలోకి రావాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదం ఊరు వాడ వాడ ఎర్రజెండా రెపరెపలాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి కిషన్ రావు,సిఐటి మండల కార్యదర్శి ప్రకాష్,పోతంగల్ శాఖ కార్యదర్శి సాయిలు,నేరల్ శాఖ కార్యదర్శి శ్రీ చైన్ నాయక్,వసంతరావు మోతిరాం, మధు తదితరులు పాల్గొన్నారు

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ నియమితులయ్యారు. సోమవారం జిల్లాలోని శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఈమేరకు ఉప్పులేటి నరేష్ కు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా బాపయ్య మాట్లా డుతూ, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ఏకైక సంఘమని, దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో విస్తరించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచేందుకు సంఘం కృషీ చేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో సంఘం కమిటీని నిర్మాణం చేసేందుకు కమిటీలు నియమించడం జరుగుతుందన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు నరేష్ కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తనకు పదవి బాధ్యతలను ఇచ్చిన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్ వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షుడు నేరువట్ల రాజలింగు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘాన్ని జిల్లాలో మరింత పటిష్టం చేసి, దేశ రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీల ఐక్యతకు కృషీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరు మధు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్, కాంపెల్లి సతీష్,సీనియర్ నాయకులు రాజన్న, జిల్లా అధ్యక్షుడు నేరువట్ల రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆసంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
29-04-2025



# టీజీవో ఆధ్వర్యంలో మెంబర్షిప్ డ్రైవ్

### అలుక కిషన్ అధ్యక్షతన పలు అంశాలపై చర్చ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్‌లో టీజీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి సంగం అమృత్ కుమార్ నాయకత్వంలో నిర్వహించిన టీజీవోస్ సమావేశం, మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన అంశాలపై చర్చ జరిగింది. ఇందులో భాగంగా సర్వ మెడికల్ కళాశాలలకు సాధారణ బదిలీలను నిర్వహించాలని డిమాండ్ చేసింది. కొత్తగా ఏర్పడిన మెడికల్ కళాశాలల్లో తక్షణమే నియామక ప్రక్రియ ప్రారంభించాల్సిన అవసరం ఉందని సూచించారు. హైదరాబాద్ నగర పరిధిలో జూనియర్ డాక్టర్లు పని చేస్తున్నా, సీనియర్ డాక్టర్లు జిల్లాల, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తుండటం అన్యాయం అని పేర్కొన్నారు. సీనియర్లను పట్టించు కోకపోవడం అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యానికి తగిన శాసనం అవసరమని అభిప్రాయపడారు. మునుపటి



కాలంలో పదోన్నతుల కోసం సేవలకు ఆధారంగా వెయిటేజి పాయింట్లు ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ విధానం నిలిపి వేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇది అమలులో ఉందని, అందుకని మరల వెయిటేజి పాయింట్ల విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. పీఆర్‌సీ బకాయిలు ఇంకా విడుదల కాలేదని, వీటిని వెంటనే విడుదల చేయాలని సంఘం డిమాండ్ చేసింది. జనాభా పెరుగుదల, జీవన ఖర్చు పెరిగిన దృష్ట్యా హెచ్‌ఆర్‌ఏ శాతం పెంచాలని నొక్కిచెప్పింది. ప్రస్తుతానికి 22 అబ్స్ట్రేషియన్స్ (గైనకాల స్టుల)లో కేవలం 6 మంది మాత్రమే పని చేస్తున్నారని, మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పరిస్థితుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కష్టమని తెలిపింది. మునుపటి నియామకాల్లో జోన్ ఆధారిత కేడర్ ఉండేదని, తర్వాత మల్టీ జోన్ కేడర్ గా మార్చారని, మునుపటి స్థితిని పునరుద్ధరించి, కొత్త నియామకాల్లోనూ అదే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గర్భిణీ మహిళ వైద్యులను ఇతర జిల్లాలకు డిప్యుటేషన్ పై పంపడాన్ని నిలిపివేసి, వారి స్వచ్ఛంద అభిప్రాయాన్ని గౌరవించాలనే విజ్ఞప్తి కూడా చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు జలగం తిరుపతి రావు, దేవిసింగ్, ఉపాధ్యక్షుడు ఎన్. రాములు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగమోహన్, అర్బన్ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ దండు స్వామి, జగదీశ్, నాగరాజు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు చెందిన అనేక మంది వైద్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిజామాబాదు జిల్లా రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో మైనారిటీ సంఘాలు శాంతియుత ర్యాలీ, నిరసనలు తెలిపాయి. సాటాపూర్ గ్రామంలో ప్రధాన కూడలిలో టెంట్ వేసుకొని బైటయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ...మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులు ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు, యువకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తి కోసం నీటితొట్లు ఏర్పాటు..

### గ్రామ కార్యదర్శి వీరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటిలో వేసవి కాలం నేపథ్యంలో మూగజీవాల దాహం తీర్చేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శి సిహెచ్ వీరేందర్ ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా నీటితొట్లలో నీటిని నింపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో నీటిని నింపేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది ఉప్పలయ్య, రవి, వెంకటేశ్వర్, వెంకన్న పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని వ్యతిరేకించిన ఆర్యవైశ్య సంఘం

### బండారు దయాకర్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఉగ్రవాద దాడిలో మరణించిన భారతీయ



పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీతో మెయిన్ సెంటర్లోని తెలంగాణ చౌరస్తా వరకు పాకిస్తాన్ డౌన్డౌన్ అంటూ భారత్ జిందాబాద్ తెలుపుతూ కొవ్వొత్తులతో పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా నిరసన ర్యాలీ నిర్వహించారు. చనిపోయిన భారత పర్యాటక కేంద్రం వద్ద పగల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన భారతీయులకు ఆత్మశాంతి కలగాలని వారి కుటుంబాలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పహాల్గామ్ దాడిలో మరణించిన వారికి నివాళులు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ వ్యాలీలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఎడపల్లి మండలంలోని మంగళ్ పహాడ్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబా, దాని అనుబంధ సంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్ర మూకలు పర్యాటకుల మతం, గుర్తింపు కార్డులు అడిగి మరీ చంపడం తీవ్రంగా పరిగణించాలని, భారత దేశం అన్ని మ ఏఙ ఏఙ ఇ-తాలను, ధర్మాలను గౌరవించే దేశం అని తెలియజేశారు. భారత దేశంలో ఉన్న హిందువులు ఇక్కడ ఉన్న వారిని గుర్తింపు కార్డులు అడిగి లష్కరే తోయిబా ఉగ్ర మూకలు చేసినట్టు చేస్తే ఇక్కడ ఒక్కడు కూడా మిగలడని హెచ్చరించారు .ఇకనైనా పాకిస్థాన్ దొంగ చాటు దెబ్బతీయడం, కాల్పులు ఆపాలని దమ్ము ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి నిలబడి పోరాడాలని సవాల్ విసిరారు. ఉగ్రవాద దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ సాగర్ చెరువులో దూకి వృద్ధురాలు ఆత్మహత్య...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

చెరువులో దూకి ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. జాన్కంపేట్ గ్రామానికి చెందిన బోదాసు దేవమ్మ(63)అనే వృద్ధురాలు రెండురోజుల క్రితం ఇంటినుండి బయటకు వెళ్లిందని సోమవారం ఉదయం గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువులో దేవమ్మ మృతదేహం తేలిందని తెలిపారు. సమాచారం అందుకొన్న ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కార్మికుల హక్కుల సాధనకై పోరాడుదాం..బి. మల్లేష్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





వివిధ కార్మాగారల్లో, కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికుల పని గంటల పెంపుదలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టుతూ, లివింగ్ వేతనాల, కనీస పెన్షన్ ల సాధనకై ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ మేడే దినోత్సవంను జరుపుకోవాలని తెలంగాణ ప్రతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం బీడీ కార్మికులతో కలిసి మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ...అమెరికాలోని చికాగో నగరంలో 139 కార్మిక వర్గం రక్త తర్పణం చేసి 8 గంటల పని దినాన్ని సాధిస్తే, నేటి పెట్టుబడిదారి వర్గాలు 10నుండి,13 గంటలు కార్మికులు పని చేయాలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతుంటే, వారి అడుగులకు మడుగులోత్తే మన దేశ పాలకులు ఏకంగా చట్టాలనే మార్చి వేసి, అమలు చేయుటకు పూనుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశ కార్మిక వర్గం అనేక త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టాలని, నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీవనానికి సరిపడా వేతనాల కోసం, ఈపీఎఫ్ కార్మికులందరికీ కనీస పెన్షన్ 9వేల రూపాయల సాధనకై మే-డే రోజున మన పాలకులపై డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున మేడేను నిర్వహించాలని బి మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనసూయ, నికేష్, రవి, ఇబ్రహీం, యూసూప్, ఇమ్రాన్ హనుమాండ్లు, మజీద్, యమునా, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 114 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ., సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన అన్నదాత..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామా అన్నదాతలు రోడ్డెక్కారు. మామిడిపల్లి రైతులు వరి పంటను కోసి వడ్లను కల్లాలలో అరపెట్టి 20 రోజులు గడుస్తున్న, కొనుగోలు కేంద్రాలలో కాట (తూకం) చేస్తలేరని, ఎన్ని సార్లు సంబంధిత అధికారులు విన్నవించిన పలితం లేకుండా పోతున్నదని, గ్రామ రైతులు రోడ్డెక్కరు. ఈ సందర్భముగా రైతులు మాట్లాడుతూ, ఆరుంగాలాలు కష్టపడి పండించిన దాన్యాన్ని తూకం వేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. అకాల వర్షంతో దాన్యం కుప్పలు తడిసి ముద్దాయితున్నవని, దీనివలన వడ్లు దెబ్బతిని మొలకెత్తే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు. అన్నదాత రోడ్డుపై ధర్నా నిర్వహించడం తో రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఇప్పడికైనా అధికారులు స్పందించి తూకం వేసి రైస్ మిల్లులకు వడ్లబస్తాలను తరలించాలని, లేనిచో, ఆర్మూర్ నిజామాబాద్ రోడ్డుపై బైటయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు.

## మరణించిన పోలీస్ కుటుంబానికి చెక్ అందజేసిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

గత సంవత్సరం నవంబర్ 27న రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాథోడ్ ప్రతాప్ సింగ్ (649) కు భద్రత ఎక్స్ గ్రేషియా రూపంలో రూ. 16లక్షల ( పదహారు లక్షల రూపాయల) చెక్కును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా రాథోడ్ ప్రతాప్ సింగ్ సతీమణి రాథోడ్ కౌసల్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్ర రావు, ఎ.ఓ అనిసాబేగం, ఆఫీస్ సూపరింటెండే%శీ%ట్ వనజ, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షకీల్ పాషా, డి.పి.ఓ సీనియర్ అసిస్టెంట్ పి. రాజేశ్వర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జిల్లా జడ్జ్ భరత లక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి భరత లక్ష్మీ సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వేసవిలో పట్టేడు అన్నం కన్న గుటికేడు నీళ్లు మంచిదని, జిల్లా నలుములల నుంచి కోర్ట్ కు కక్షి దారులు వస్తారని, అందుకే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడికి వచ్చే వారు అందరు సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కోర్ట్ జడ్జి అశాలత, రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాస్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి గోపి కృష్ణ, మేజిస్ట్రేట్ లు కుష్బూ ఉపాధ్యాయ, శ్రీనివాస్ రావు, హరి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సాయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు, జి.పి.అమిదల సుదర్శన్, సీనియర్, జూనియర్, న్యాయ వాదులు, కాక్షి దారులు, న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు..

## అశోక్ సాగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామం శివారులోని అశోక్ సాగర్ చెరువులో ఓ గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామ శివారులో గల అశోక్ సాగర్ చెరువులో తూము వద్ద ఓ 45 నుండి 50సంవత్సరాల వయస్సు గల శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానిక పంచాయతీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుడు 45 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉంటుందని ఎవరైనా తప్పిపోయి ఉంటే గానీ సదరు వ్యక్తి వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తాగిన మైకంలో మూత్ర విసర్జనకు వెళ్ళి ప్రమాదవశాత్తు బావిలో పడి ఓవ్యక్తి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ గ్రామంలో సోమవారం చోటుచేసుకొంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మంగళి దేవిదాస్(28) అనే యువకుడు ఆదివారం గ్రామ శివారులోని తోళ్ల బావి వద్ద తన మిత్రులతో కలిసి మద్యం సేవించాడని ఈ క్రమంలో మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు తోళ్ల బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిపోయాడు. ఈ మేరకు సోమవారం బావిలో శవం తేలియుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు శవాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య మంగళి లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు..



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
29-04-2025


# పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య అని, సిపిఎం ఈ ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తుందని, సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య యుద్ధం ప్రకటించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండల పరిధిలోనే నాగులవంచలో సిపిఎం మధిర డివిజన్ విస్తృతస్థాయి సమావేశం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు లేని ప్రభావం నుంచి ప్రస్తుతం ప్రపంచం కమ్యూనిస్టుల ప్రభావం కలిగిన స్థానంలోకి వస్తున్నాయన్నారు. మిత్ర, శత్రు దేశాలు అనే తేడా లేకుండా తను ఇష్టానుసారంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధిస్తున్నారని విమర్శించారు. కానీ కమ్యూనిస్టు దేశమైన చైనా ట్రంప్ విధానాలకు దీటుగా సమాధానం చెబుతుందన్నారు. పెట్టుబడిదారీ విధానాలను ఢీకొట్టగలిగే శక్తి కమ్యూనిస్టు దేశాలకు మాత్రమే ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సృష్టించాలనేది ట్రంప్ విధానమని విమర్శించారు. ఈ విధానాలను అనేక దేశాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ట్రంప్ కస్టమ్స్ సుంకాల విధింపు పై మన దేశ ప్రధాని నరేంద్ర మోడీని అమెరికా విలేకరుల ప్రశ్నిస్తే దీటుగా



సమాధానం చెప్పకుండా ట్రంప్ తో మాట్లాడతామని చెప్పటం బాధాకరమన్నారు. ఉగ్రవాదులు దాడులలో హిందువులు, ముస్లింలు మృతి చెందారని ఇది అత్యంత హేయమైన చర్యగా సిపిఎం పరిగణిస్తుంది అన్నారు. ఉగ్రవాద, టెర్రరిస్ట్ దాడులను సిపిఎం నిత్యం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏది చెప్తే దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల ఊపుతున్నాడని ఎద్దేవా చేశారు. అభివృద్ధి నిరోధక విధానాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మధిర డివిజన్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతులు ఎక్కువగా ఉన్న ప్రాంతం అన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను నష్టపరిచేవిగా ఉన్నాయన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి చట్ట పద్ధతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మధిర డివిజన్ సాగర్ నీటి సమస్య ఎదుర్కొంటుందని, సాగర్ ఆయకట్టు కూడా ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి రైతులను రక్షించుకునేందుకు రైతు పోరుబాట తప్ప మరో మార్గం లేదన్నారు. రైతు ఉద్యమాల నిర్మాణం కోసం జరిగే గ్రామ, మండల, డివిజన్ రైతు సదస్సులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. తొలుత సంతాప తీర్మానాన్ని ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ ,బొంతు రాంబాబు ,మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు ఐదు మండలాల కార్యదర్శులు రాచపంటి రాము, కిలారు సురేష్, మంద సైదులు, పడకంటి మురళి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య, పయ్యావుల ప్రభావతి, దివ్వెల వీరయ్య, శీలం నరసింహారావు, ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు .

# కేర్ డిగ్రీ కళాశాలలో ఫేర్వేల్ పార్టీ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని "కేర్ డిగ్రీ కళాశాల" విద్యార్థులు ఘనంగా వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ప్రముఖ డాన్స్ మాస్టర్లు వినయ్, అమృత్ శిష్య బృందం చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా కూచిపూడి నృత్య గురువులు శ్రీనివాస్ శిష్యులు స్వాగత నృత్యం చేసి అలరించారు. జ్యోతి ప్రజ్వలన తరువాత కశ్మీర్ పహల్గాం మృతులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. విద్యార్థులు ఇక్కడ నుంచి సమాజానికి సేవ చెయ్యడానికి వెళ్లాలని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ అన్నారు. రేపటి భారతదేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందని అన్నారు. విద్యార్థి దశలో మతాలకు అతీతంగా విద్యార్థులు ఉంటారని అంన్నారు. కాలేజీలో చదివే విద్యార్థులు "భారతీయులు" అవుతారని, వారికి ఏ మతం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, శంకర్, సందేష్, సందీప్, శ్రీనివాస్, నిసార్ అలి, మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల్లోనూ బడిబాట నిర్వహిస్తున్న సిర్పూర్ ఉపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వేసవి సెలవులైనప్పటికీ సిరిపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాటకు నిర్వహించారు. గ్రామంలోని ఇల్లిల్లూ తిరుగుతూ గ్రామంలోని విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఇస్తున్న సౌకర్యాలు, విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న పుస్తకాలు, నోటు పుస్తకాలు, డ్రెస్సులు మధ్యాహ్నం భోజనం మొదలైన వాటి గురించి తెలుపుతూనే, వీటితోపాటు సిర్పూర్ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం సాధించిన అనేక రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి బహుమతులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చారు. సిరిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన సిరిలేఖలు పుస్తకాన్ని అందరికీ అందజేశారు. తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలను కలిసి ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను చేర్చి బలోపేతం చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

# పుట్టపాక పద్మశాలి కుల సంఘం అధ్యక్షునిగా గజం సత్యనారాయణ

## 8మంది కార్యవర్గ సభ్యులతో కుల సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఎలక్షన్లు జరిగినవి కుల సంఘం అధ్యక్షునిగా గజం సత్యనారాయణ, ఎనిమిది మంది డైరెక్టర్లు కుల సంఘాన్ని ఏర్పాటు చేసినారు,చిట్టిపోలు నాగరాజు, పగిడిమర్రి భావన ఋషి, చెరుపల్లి రామలింగం, గంజి వెంకటేశం, గూడెల్లి బాలరాజు, గజం భద్రయ్య, గోలి సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా గెలుపొందినారు.

# సిద్ధపురం గ్రామానికి నిధులు మంజూరు.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

నందిపేట మండల సిద్ధపూర్ గ్రామకమిటి సభ్యులు, గ్రామపెద్దలు , కాంగ్రెస్ నాయకులు ,ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరు విజయకుమార్ రెడ్డినికలిసి తమ గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి, దేవాదాయ శాఖ నుండి నిధులు కావాలని కోరగా , ఆయన జిల్లా ఇన్చార్జి సంప్రదించిగా,దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ తో మాట్లాడి, 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన జి ఓ కాపిని, గ్రామ కమిటీ సభ్యులకు,కాంగ్రెస్ నాయకులకు,గ్రామ పెద్దలకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కమిటీ,గ్రామ నాయకులు, అందరు కలిసి గ్రామంలో లక్ష్మీ నరసింహ మందిర అభివృద్ధి కొరకు 50 లక్షలు మంజూరు చేసినందుకు జూపల్లి కృష్ణారావుకు,మంత్రి సురేఖకు, వినయ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈత వనం దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో ఈతవనం సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది కాలిపోతున్న ఈతవనాన్ని మంటలను ఆర్పి వేశారు. ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులకు తెలిపిన రెస్పాండ్ కాలేదు. వైన్స్ దగ్గర ఈత వనం దగ్గర విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ బీడీలు, సిగరెట్లు తాగి పడే పడేయడంతోనే నిప్పంటుందని భావిస్తున్నారు.

# సిహెచ్‌సిలో అమ్మ ఒడి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సోమవారం సిహెచ్‌సిలో అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. గర్భిణీలకు వైద్య పరీక్షల నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించాలని సూచించారు. రక్తహీనతలు తలెత్తకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో RBSK వైద్య సిబ్బంది గౌతమీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తా 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ స్వగృహంలో బిజెపి ఖిల్లా మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ విక్షించారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన సందేశాన్ని వివరిస్తూ 370 ఆర్టికల్ రద్దు తరువాత కాశ్మీర్ లో శాంతి భద్రత, విద్య వ్యవస్థ బలోపేతం, ప్రజాస్వామ్యం పటిష్టం, పర్యాటక రంగ అభివృద్ధి చూసి శత్రువులు జీర్ణించుకోలేక మరోసారి ద్వాంసం చేయాలనీ చూస్తున్నారన్నారు. పహల్గామ్ లో హిందువుల పై జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతి భారతీయుని రక్తం మరుగుతుందని, ఉగ్ర దాడికి తప్పక జవాబు ఇచ్చి తిరుతాం అన్నారు. ప్రపంచ దేశాలు అన్ని భారత్ వైపు ఉన్నాయని అన్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేసే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఇస్రో చంద్రయాన్ 2 విఫలం తరువాత కేంద్ర ప్రభుత్వం సహాయసహకారంతో చంద్రయాన్ 3 విజయం ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసింది అన్నారు. దేశంలో మారు మూల గ్రామాలలో ఉన్న చేతి వృత్తుల కళ రంగాలను కేంద్రం ప్రోత్సాహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 5గురు పేకాట రాయుళ్ల అరెస్ట్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారు లోని డంపింగ్ యార్డ్ వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సోమవారం పట్టణ సీఐ వెంకట నారాయణ, ఎస్సై హాబీబ్ సిబ్బంది తో కలిసి పేకాట వస్తావారాలపై దాడులు నిర్వహించారు. ఐదుగురు పేకాట రైయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి1950 నగదు,4 మొబైల్ ఫోన్లు,ఒక ద్విచక్రవాహనం,ఒక కార్ ను స్వాధీన పరుచుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నారని తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉధృతమవుతున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యమం...

## 10వ రోజుకు చేరిన ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం గత పది రోజులుగా నిరవధిక ధర్నాలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కాంట్రాక్ట్ అధ్యాపకులు గత రెండు దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన విద్యా సేవలను అందిస్తూ, విద్యా రంగ అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అయినప్పటికీ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలల అధ్యాపకులను రెగ్యులర్ చేస్తూ, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను విస్మరించిన దురదృష్టకరమైన అంశాన్ని వారు ప్రస్తావించారు.గతంలో మంత్రులు దుదెల శ్రీధర్ బాబు, సీతక్క, భట్టి విక్రమార్క మా తరపున మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇప్పుడు వారు అధికారంలో ఉన్నందున తగిన న్యాయం చేయాలని, మేనిఫెస్టో హామీని అమలు చేయాలని కాంట్రాక్ట్ అధ్యాపకులు కోరుతున్నారు.ఈ సందర్భంగా జేఎన్టీయూ హైదరాబాద్‌లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, ఆయనకు వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగం మంజూరు చేసిన సమానత్వం, న్యాయం విలువలను గుర్తు చేస్తూ, తాము కూడ న్యాయమైన గుర్తింపు కోసం ఉద్యమిస్తున్నామని తెలిపారు.కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రభుత్వం వెంటనే స్పందించి, మేనిఫెస్టో ప్రకారం తక్షణమే రెగ్యులర్ చేయాలని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని గట్టిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని సురేష్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (29-04-2025)MADDK_times of varha main (13-2).qxd 4/29/2025 6:58 AM Page 5



# పీసీసీ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి ఆగ్రహం

- కాంగ్రెస్ కండకావరమా.. అధికార మదమా..?
- బీఆర్ఎస్ సభ సక్సెస్ పై ఎందుకంత అక్కసు..?
- వరంగల్ లో బీఆర్ఎస్ జనసునామీతో కాంగ్రెస్ సర్కారులో వణుకు
- పీసీసీ అధ్యక్షుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- రజతోత్సవ సభ హిట్ తో ఇక కాంగ్రెస్, బీజేపీల ఖేల్ ఖతం
- సభ సక్సెస్ పై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



వరంగల్ - ఎల్కతుర్తిలో నిన్న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో విస్కీ బాటిల్లే కనిపించాయని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు విస్కీ బాటిల్లా..? సభా ప్రాంగణమంతా ఇసుకేస్తే రాలనంతగా క్రిక్కిరిసిన లక్షలాది మంది ప్రజలు నీకు కనిపించలేదా? నీకు కంటి చూపు మందగించిందా..? లేక కాంగ్రెస్ కండకావరమా..? అధికార మదమా..? అని ఆయన నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ సభ సక్సెస్ పై కాంగ్రెస్ కు ఎందుకంత అక్కసు అని మండిపడ్డారు.వరంగల్ లో బీఆర్ఎస్ జనసునామీతో కాంగ్రెస్ సర్కారులో వణుకు మొదలైందనిఆయన అన్నారు. వరంగల్ సభ ద్వారా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలకు బీఆర్ఎస్ భయాన్ని పరిచయం చేసిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే ఏం చేయాలో తెలియక మతి చలించి పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఓర్వలేని విమర్శలకు దిగి తమ డొల్లతనాన్ని బయట పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. పాలన చేతకాక విపక్షంపై నోరు పారేసుకుంటున్నరని, సీఎం రేవంత్ కు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించే స్థాయి లేదని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అరాచకం కాంగ్రెస్ కవచకుండలాలని ఆయన ఎద్దేవా చేశారు. అలాంటి కాంగ్రెస్ అవినీతి బురదమడుగులో మునిగితేలుతున్న మీరు కేసీఆర్ ఫ్యామిలీని ఆడిపోసుకుంటున్న తీరు చూస్తుంటే వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు పోయినట్టుందని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. పీసీసీ అధ్యక్షుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా వరంగల్ - ఎల్కతుర్తిలో నిన్న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ హిట్ అని జీవన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక కాంగ్రెస్, బీజేపీల ఖేల్ ఖతం అని ఆయన వ్యాఖ్యా నించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సంబురం అనగానే కాంగ్రెస్ పార్టీ కండ్లలో నిప్పులు పోసు కుందని, వరంగల్‌సభ జరగకుండా సర్కారు పెద్దలు కుట్రలు, కుతంత్రాలు చేశారని ఆయన మండిపడ్డారు. అడుగడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు విధించారని, సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి వచ్చే దాదాపు వెయ్యికి పైగా వాహనాలను హుస్నాబాద్ దాటిన తర్వాత కొత్తపల్లి నుంచి యూ టర్న్ చేసి తిరిగి వెనక్కి మళ్ళించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ల పేరుతో స్వయంగా పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపడం సర్కారు దమననీతికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. ఆర్టీవో స్థాయి అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారని, స్కూల్ బస్సులు అద్దెకిచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారని జీవన్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపన్నాగాన్ని, సహాయ నిరాకరణతో సభను విచ్ఛిన్నం చేసే కుట్రను తెలంగాణ ప్రజలు అడ్డుకున్నారన్నారు. సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సభ జరగకుండా చేయాలన్న కాంగ్రెస్ సంకుచిత బుద్ధి తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల ముందు పారలేదన్నారు. తండోపతండాలుగా తరలివచ్చిన సబ్బండ వర్గాలు, బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ జెండా పవర్ చూపించారని జీవన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నక్కజిత్తులను, అప్రజాస్వామిక ఎత్తుగడలను గులాబీ సైన్యం చిత్తుచేసి వరంగల్ పోరుగడ్డకు పోటెత్తిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ స్పీచ్ తో కాంగ్రెస్ నేతలకు మైండ్ బ్లాక్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలెప్పుడు జరిగినా ఇందిరమ్మ హింసారాజ్యానికి ప్రజలు చరమగీతం పాడటం, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సంక్షేమ రాజ్యానికి స్వాగతం పలకడం ఖాయమని వరంగల్ సభ చాటి చెప్పిందని ఆయన అన్నారు. ఓరుగల్లుకు వేలాదిగా తరలి వెళ్లిన నిజామాబాద్ జిల్లా ప్రజలకు, సబ్బండ వర్గాలకు, పార్టీ నేతలు, శ్రేణులకు నా పాదాభివందనాలు అని పేర్కొన్న జీవన్ రెడ్డి రజతోత్సవ సభ విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి

## భూమయ్య మాదిగను పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:




నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాదిగ ఇటీవల కాలంలో చెట్టు మీద నుండి క్రిందపడి తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది. హాస్పిటల్ లో చికిత్స పొంది ఈ మధ్య కాలంలోనే ఇంటికి చేరు కున్నారు. ఈ సందర్భంగా లస్సింగారి భూమయ్య మాదిగ ని వారి స్వగృహంలో పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకోవడం జరిగింది.వారి కుటుంబానికి మనో ధైర్యం తెలియజెప్పడం జరిగింది. భూమయ్య మాదిగ త్వరగాకోలుకోవాలనిఆకాంక్షించడం జరిగింది. లస్సింగారి భూమయ్య దాదాపు 15 సంవత్సరాలుగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయ కత్వంలో ఎమ్మార్పీ ఎస్ ఉద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్నాడు.అనేక మిలిటెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.సైకిల్ యాత్రలు, పాదయాత్రలు , దీక్షలు ఇలా మంద కృష్ణ మాదిగ ఇచ్చిన ప్రతి ఉద్యమ కార్యాచరణను అమలు చేయడంలో ముందు వరసలో ఉండే వాడు. అందువల్లమంద కృష్ణ మాదిగ భూమయ్య మాదిగ ని గుర్తించి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిపదవీబాధ్యతలు అప్పగించారు.వారు త్వరగా కోలు కోవాలని కోరు కుంటున్నాం.ఈ కార్యక్రమంలోలి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ,జిల్లా సీనియర్నాయకులు గంధమాల నాగభూషణం మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ,ఆకారం రమేష్మాదిగ,జిల్లామహిళా నాయకురాలు పద్మమాదిగ,సావిత్రి మాదిగ,జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి మాదిగ,జిల్లా కార్యదర్శి పోచిరం మాదిగ ,రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్ మాదిగ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ, దావు ఆదిత్య మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య మాదిగ, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బోనకల్ మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్

- మతిస్థిమితం లేని వృద్దురాలను వృద్ధాశ్రమంకు తరలించిన గుగులోతు రమేష్
- తన జీవితాన్నే ప్రజా సేవకు అంకితం చేసిన గుగులోతు రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





గత 15 రోజులుగా ఒక మతిస్థిమితం లేని వృద్ధ మహిళ ఒరిస్సా నుండి బోనకల్ మండల కేంద్రానికి చేరుకొని ఆ వీధి ఈ వీధి తిరుగుగుకుంటూ మండల కేంద్రంలో గల తీగల శ్రీదేవి అనే మహిళ కూల్ డ్రింక్ షాప్ దగ్గర కు చేరుకొని జీవనం కొనసాగిస్తుంది.. ఆమెకు సరిగ మతిస్థిమితం లేకపోవడంతో సమయానికి భోజనం పెట్టేవారు లేక కనీసం నిరంధించేవారు లేక ఇబ్బంది పడుతుంటే కూల్ డ్రింక్ షాప్ యజమాని తీగల శ్రీదేవి బోనకల్లు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్‌కు సమాచారం అందించింది. రమేష్ తక్షణమే స్పందించి అక్కడకు వెళ్లి వృద్ధ మహిళకు భోజన సదుపాయాలు అందించి. ఆమె సమాచారం బోనకల్ ఎస్సై మధు బాబుకు విషయం తెలియజేసి స్థానికంగా ఉన్న వృద్ధుల వృద్ధాశ్రమంలోకి మతిస్థిమితం లేని వృద్దురాలను తరలించి ఆమె గురించి వృద్ధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడి రమేష్ మానవత్వం చాటుకున్నారు. ఆ మతిస్థిమితం లేని వృద్ధ మహిళా ఉన్నట్లు కొంతమంది అధికారులకు తెలియజేసిన కూడా వారు పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. రమేష్ కి తెలిసిన వెంటనే స్పందించి ఆ మహిళలకు సహాయం చేయడంతో స్థానికులు గుగులోతు రమేష్ ను అభినందించారు.తన జీవితాన్నే ప్రజా సేవకు అంకితం చేసిన గుగులోతు రమేష్ గుగులోతు రమేష్ బోనకల్ గ్రామంలో ఎవరు ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా పలకరిస్తూ... రోడ్డుమీద ఎవరు నడిచి వెళ్తున్న వారిని తన మోటారు వాహనంపై ఇంటిదగ్గర దిగబెడుతూ సహాయ సహకారాలు అందిస్తూ బోనకల్ గ్రామంలో అందరి నోట్లో నాలుకల మెసులుకుంటూ ఉంటుంటాడు. తాను చిన్నతనం నుండి గ్రామంలో అందరికీ సహాయం చేస్తున్నడంతో గత ఎన్నికలలో ఎంపీటీసీగా నిల్చని బోనకల్ మండలంలో అందరికంటే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన విషయం అందరికీ తెలిసిందే.తన కుటుంబంలో భార్య ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ... గ్రామంలో ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యుడిగా అనుకుంటూ సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు...ఆర్థికంగా నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ తనకు వీలైన సహాయ సహకారాలు అందిస్తూ గ్రామంలో అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా ఉంటారు

# కుట్టుమిషన్ కార్మికులకు ఏకరూప దుస్తుల బట్ట అందజే

## అందజేసిన స్థానిక ఎమ్మార్వో రేణుక చావన్, ఎంపీడీవో రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలో సోమవారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏక రూప దుస్తులు కుట్టుటకు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే కుట్టు మిషిన్ కార్మికులకు ఏక రూప దుస్తుల బట్టను స్థానిక ఎమ్మార్వో రేణుక చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రీహరి, ఐకెపి ఎపిఎం గంగరాజు, సీసీలు, కార్మికులు సీఆర్పీలు, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ప్రతేక ఉపాధ్యాయులు పెంటయ్య, పాల్గొన్నారు.

# ప్రజావాణిలో తహసీల్దార్ రేణుక చావన్ వినతి

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలో సోమవారం రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో తహసీల్దార్ రేణుక చావన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇస్తున్న రేషన్ కార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులో పేర్లు డిలీట్ చేయించుకున్న వారికి నూతన రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. అలాగే రాష్ట్రంలో పెండ్లి అయిన మహిళలకు వారి భర్త రేషన్ కార్డులో పేర్లు వచ్చే విధంగా చూడాలన్నారు. పిల్లల పేర్లు కూడా వారి యొక్క తండ్రి రేషన్ కార్డులోనే పేర్లు రావాలన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న విధంగా లేకుంటే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుటుంబ కుల గణన సర్వేలో నమోదైన కుటుంబాల ఆధారంగా రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొజిరం,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలపై అవగాహన సర్వే..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మానసిక స్థితి, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు బాన్సువాడ ఏరియా ఆసుపత్రి వైద్యుడు విజయభాస్కర్ పేర్కొన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని పలు వార్డుల్లో బీబీనగర్ ఏమ్స్ బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మానసిక ఒత్తిడి, ఆత్మహత్య ప్రవర్తన, వ్యసనానికి సంబంధించిన రుగ్మతలపై సమాచారం సేకరించి నట్లు వివరించారు. అంతకుముందు దానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దయానంద్, ఎయిమ్స్ బృందం సభ్యులు వెంకట్, శ్రీధర్, రంజిత్, గ్రేస్, మాధురి, వినీత, తదితరులు, పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి గ్రామ స్వరాజ్య సన్నిధి


## ఉచిత టైలరింగ్ శిక్షణ




టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాల కోసం గ్రామ స్వరాజ్య సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి కోరారు.సోమవారం సదాశివనగర్ మండలం ఐకెపి మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్వరాజ సంస్థ ద్వారా ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.మండలం లోని అన్ని గ్రామ లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు ఎస్ బి ఐ వారి సౌజన్యం తో సబ్సిడీ లో కుట్టు మిషన్ అందిస్తామని అన్నారు. కుట్టు మిషన్ ధర రూ, 18000 కాగా సబ్సిడీ లో పికో మరియు స్టిచింగ్ కమిషన్ లో ఉన్న మిషన్ ను సబ్సిడీ లో రూ, 6500 కు పంపిణీ చేస్తామన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ ప్రాంత యువతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాజిరెడ్డి, సీసీలు గ్రామ స్వరాజ సంస్థ మండల్ కోఆర్డినేటర్,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పండరీపూర్ శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మహారాష్ట్రలోని పండరీపూర్ లో గల ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ రుక్మిణీ పాండురంగ విఠలేశ్వర స్వామి వారి దేవాలయానికి వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .పోచారం కి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు, అనంతరం మరాఠీ సంప్రదాయంలో శ్రీ పండరిపూర్ విట్ఠలేశ్వరుని భజనకార్యక్రమంలో పాల్గొన్న పోచారం. పోచారం వెంట ఆలయ కమిటి సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
29-04-2025


# నేషనల్ హైవే భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగపూర్– అమరావతి నేషనల్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వందనం, కొదుమూరు గ్రామ రైతుల తో కలిసి నేషనల్ హైవే అధికారులు, జిల్లా కలెక్టర్ని కలిసి నమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండపర్తి మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు పంట పొలాలకు వెళ్ళేందుకు అండర్ పాస్ లు,సర్వీస్ రోడ్లు ఇవ్వాలని, రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న వ్యవసాయ బావులకు,హార్టికల్చర్ పంటలైన పామాయిల్ సుబాబుల్ దీర్ఘకాలిక పంటలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎకరానికి నష్టపరిహారం బహిరంగ మార్కెట్ ప్రకారం రూ.25 లక్షల నుంచి రూ.30లక్షలుకు పెంచాలని డిమాండ్ చేశారు.స్పందించిన జిల్లా కలెక్టర్ అండర్ పాస్ లు,సర్వీస్ రోడ్లు పంట నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మిగతా సమస్యలు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, జిల్లా కోశాధికారి దొబ్బల వెంగళరావు, జిల్లా నాయకులు కొల్లి సీతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట్యాల అప్పారావు, రైతులు పెంట్యాల వెంకటేశ్వర్లు, రేగళ్ల వెంకటేశ్వర్లు,



మధుసూధన్ రెడ్డి, జనగాం వెంకటేశ్వర్లు, నీరుడు గోవిందరావు, వేముల సతీష్, చిట్టిమోదు లింగయ్య,కంసాని కిరణ్,కూచివపుడి వెంకటేశ్వర్లు,ఆవుల సైదులు,నారపోగు శ్రీను, పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిధి ముఖ్య మంత్రి సహాయ నిధి : బండి రమేష్

### లబ్ధిదారుల కు రూ.1,83,500ల ముఖ్యమంత్రి సహాయనిది అందచేత..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ కి చెందిన తుక్కి శెట్టి. యోగేశ్వర్ కి 60,000/– రూపాయల చెక్కు, బాలనగర్ కి చెందిన వెంకటాద్రి. రాజేశ్వరి కి 32,500/– రూపాయల చెక్కు, అల్లాపూర్ కి చెందిన అబేద 60,000/– చెక్కు మరియు ఫతేనగర్ కి చెందిన కుక్కల బుజ్జమ్మ కి 31,000/ రూపాయల చెక్కులు మంజూరైనవి.కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,83,500/– రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్ రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి గౌతమికి రూ.25 వేల ఆర్థిక సహాయం

### దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించాలి : మన్నేపల్లి సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి గ్రామానికి చెందిన చదువుల తల్లి చేబ్రోలు గౌతమికి సోమవారం ఖమ్మంలో శ్రీనగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేబ్రోలు గౌతమికి 25 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం తన తల్లిదండ్రులు నెలల వ్యవధిలో మృతి చెందినప్పటికీ మనసులో ఎంత విషాదకరమైన బాధ ఉన్నప్పటికీ బాధలన్నీ అధిగమించి విద్యారంగమే జీవితానికి దిక్సూచిగా అనుకుని క్రమశిక్షణతో చదివి తెలంగాణ రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా గౌతమి నిలిచిందని వారు అభినందించారు. రాబోవు రోజుల్లో క్రమశిక్షణతో చదివి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని వారు కోరారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిని చేరుకొని సమాజంలో అత్యున్నత స్థానం పొందాలని గౌతమికి సూచించారు.. ఏ విద్యార్థి అయినా ఈరోజు కష్టపడి చదివితే రేపటి రోజు ఫలితాలు వారి జీవితాన్ని మార్చే విధంగా ఉంటాయని వారన్నారు. ఈ



కార్యక్రమంలో.. మన్నేపల్లి సత్యనారాయణ, వీరయ్య, గోగినేని వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామారావు, ప్రసాద్ రెడ్డి, జానయ్య, డాక్టర్ ఎస్ జై సింహ, బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, గౌతమీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పస్తాల వర్ధమానుకోటలో ఘనంగా లింగమంతుల స్వామి, గంగ దేవమ్మ జాతర

టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం

నాగారం మండలం వర్ధమానుకోట పస్తాలలో నీ యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి, గంగాదేవి జాతర సోమవారం ఘనంగా జరుపుకున్నారు. యాదవులు భేరీలు కొడుతూ కాళ్లకు గజ్జలు కట్టుకొని నృత్యాలు చేయగా మహిళలు బోనాలను అందంగా అలంకరించి సౌనమ్మ, మల్లన్న, గంగమ్మ దేవతలకు సమర్పించి మొక్కలు కొబ్బరికాయలు , బోనాలు యాటపోతుల చెల్లింపు కార్యక్రమం అంగరంగ వైభోపేతంగా నిర్వహించారు. యాదవులు చేసిన కటారి విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోయాదవ సోదరులు, మహిళ లు, భక్తులు తదితర గ్రామస్తుల పెద్దలు పాల్గొన్నారు.

# కదులాపూర్‌లో డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్స్ వాడ మండలంలోని కాదులాపూర్ గ్రామంలో ఏప్రిల్ నెల అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణచేసి పూలమాలలు వేసి జండా ఆవిష్కరణ చేసిన అనంతరం బుద్ధ వందనం చేసి జై భీమ్ జై జై భీమ్ అంటూ నినాదాలు చేసిన అల్ ఇండియా బంజారా సేవా లాల్ సంగం జిల్లా అధ్యక్షులు బద్య నాయక్ రాథోడ్ బాన్స్ వాడ ఏఎంసి మాజీ చైర్మన్ నేర్రే నర్సింలు కార్యక్రమంలో కాదులాపూర్అధ్యక్షులు దాదేకర్ సురేష్ కాలే పుండలిక్ నాగేందర్ దళిత సంఘాల నాయకులు బంగారు మైషయ్య, మన్నె చిన్న సాయిలు, గైని రవి, కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు, పోతురాజు సాయిలు, మన్నె నాగభూషణం, ఆర్టీసీ మారుతీ, బి. దత్తు, అంబేద్కర్ సంగం వివిధ గ్రామ అధ్యక్షులు న్యాలకంటి గంగాధర్, బేగరి పాపయ్య, శెట్లూరు పెద్ద సాయిలు, లింగం, గైన చిన్న సాయిలు, గ్రామస్తులు షేక్ బాబు, నారాయణ, తండా నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

# అల్లాపూర్‌లో బీరప్ప కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో భీరప్ప కామరతిల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావ్, పిట్లం, పెద్ద కొడప్ గల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరుసగా హన్మండ్లు,మహేందర్ రెడ్డి, మల్లప్ప పటేల్,మల్లేశం,పాపిరెడ్డి, ఇస్మాయిల్ పటేల్, చుట్టుపక్కల ప్రజలు పాల్గొన్నారు.

# నేడు లింగంపేట్‌కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రాక

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

లింగంపేట్ మండలంలోని సెట్పల్లి గ్రామంలో నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ వస్తున్నట్లు లింగంపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలు పాల్గొని భూభారతిపై అవ గాహన సదస్సు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# వాగులో హద్దులు ఏర్పాటు..

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం రెవెన్యూ శివారులో బిక్కేరు వాగులు లో మన ఇసుక మన వాహనం పాలసీ లో హద్దులు దాటి ఇసుకను తోడుతున్నారని శనివారం పర్మిషన్ ఒకచోట ఎత్తేది మరోచోట అనే కథనం వార్తాపత్రికల్లో రావడంతో సోమవారం స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్య డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రకాష్ ఆధ్వర్యంలో భిక్కేరు వాగులో సర్వే చేసి జాజిరెడ్డిగూడెం నాగారం మండల ల మధ్య హద్దులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విచారణలో హద్దులు దాటి ఇసుక ఎత్తినట్లుగా నిర్ధారణ అయిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల రైతులు వాదోపవాదాలకు దిగినట్లుగా సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి హద్దులు దాటి ఇసుక తోడుతున్న వారిని అక్కడ నుండి పంపించేశారు. ఇసుక రీచ్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఆర్వో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే హద్దులు దాటి ఇసుకను ఎత్తారని రైతులు ఆరోపిస్తున్నారు. హద్దులు నిర్వహించారు సరే నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన



ఎస్ ఆర్ ఓ పై చర్యలు ఏవని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మన ఇసుక మన పాలసీ ద్వారా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో ఇసుక రవాణా జరగాలి కానీ ఎస్ ఆర్ ఓ నిర్లక్ష్యంతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జరగడం గమనార్హం. జిల్లా అధికార స్పందించి మన ఇసుక మన పాలసీ ని పటిష్టం చేయాలని రైతుల కోరారు. వారి వెంట ఆర్ ఐ అల్లావుద్దీన్ సర్వేయర్ సాయి కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పెద్ద తాడుగూరులో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ డివిజన్ పరిధిలోని మద్నూర్ మండలం పెద్ద తడగూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 134 వ అంబేద్కర్ జయంతి ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమతా సైనిక్ దళ్ జాతీయ ఉపాధ్యక్షులు షాన్ రేంజర్ల రాజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, ఓసీలకు రిజర్వేషన్లను కల్పించిన మహనీయుడని, అందరికీ ఓటు హక్కు,చదువుకునే హక్కు ఆర్థిక రాజకీయ,సామాజికసమానత్వం, కులమత ధనిక పేద తేడా లేకుండా అందరికీ సమాన హక్కులను రాజ్యాంగంలో కల్పించిన మహనీయుడని అందరూ ఆయన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అయ్యల సంతోష్,గైని ప్రవీణ్ రఘు,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శివ, వాగ్మారే సంతోష్, మొగులజీ,అర్జున్, మారుతీ,రాహుల్,రాజు,గైని సాయిలు,యాదవ్, అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుడు ప్రకాష్ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన

# బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "పి కే ఎల్ లిమిటెడ్ కంపెనీ" లో ప్రకాష్ అనే కార్మికుడు గత 20 సంవత్సరాల నుంచి పనిచేసేవారు, ఆరోగ్యం బాగా లేనందున "పి కే ఎల్ లిమిటెడ్" కంపెనీలో మానేయడం జరిగింది... ప్రకాష్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ రూ.1,1800లు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు ప్రకాష్ కు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 1,18000/– అలాగే కార్మికుని ఆరోగ్యం బాగాలేని కారణంగా గుడ్విల్ గా కలిపి మొత్తం 1,150000/– వేల రూపాయలు ఇప్పించడం, జరిగింది...కార్మికుడు ప్రకాష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశం క్రియాశీల సభ్యత్వ కార్డు పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని స్టేషన్ రావినూతల లో సోమవారం ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ చేతుల.మీదుగా గతంలో తెలుగుదేశం పార్టీ క్రియశీల సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వం కార్డులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో క్రియశీల సభ్యత్వాలతో బోనకల్ మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని, బోనకల్ మండలంలో రావినూతల గ్రామం 243 సభ్యత్వలతో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్డును జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైనేని రవికుమార్, తెలుగు యువత నాయకులు తూటిపల్లి శ్రీనివాసరావు, తాటి వీరభద్రం, ఆలేటి చంద్రయ్య, సావిత్రి, గుడిసె రాములు, లింగమ్మ, పర్స నబోయిన వీరన్న, నాగమణి, తాటి సైదులు, జిడుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
29-04-2025


# తెలంగాణకు చివరి విలన్ కెసిఆర్

- బిఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్‌ఫ్లాప్
- ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చూసి కెసిఆర్ గుండెల్లో గుబులు
- అభివృద్ధిపై చర్చకు కెసిఆర్ సిద్ధమా?
- పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సవాల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కెసిఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని పిసిసి చీ ఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిడుతూ ఆదివారం జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ప్లాప్ అయ్యిందన్నారు. తెలంగాణకు ఫస్ట్ అండ్ లాస్ట్ విలన్ కెసిఆర్‌అని విమర్శలు చేశారు. కాంగ్రెస్ బిక్షతో కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కెసిఆర్‌కు గుండెల్లో గుబు లు మొదలయ్యిందన్నారు. 420 హామీలంటూ విమర్శిస్తున్న కెసిఆర్ మీ పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 15 నె లల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు. టైం, వేదిక మీరే డిసైడ్ చే యాలని, చర్చకు ఎక్కడికి రమ్మంటే అయ్యిందని జ న్వాడలో ఉన్న ఫాంహౌస్‌లు ఎవరివని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ అరాచక పాలనను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కెసిఆర్ శకం ముగిసింది : రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉ న్నాయని, అసలు ఈ సభలో అసలు మహిళలే కనిపించలేదని పిసిసి అధ్యక్షుడు ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్ర సంగంలో పసలేదని ఇక తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ శకం ముగిసిందని ఆయన ఆరోపించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కు టుంబాన్ని నకిలీ గాంధీలు అనడం కెసిఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని, కెసిఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. గాంధీ కు టుంబం పెట్టిన రాజకీయ బిక్షతోనే కెసిఆర్ కుటుం బం లక్షల కోట్లకు పడగలెత్తిందని ఆయన ధ్వజమెత్తా రు. బిజెపి, బిఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి ని దర్శనం బిజెపిపై కెసిఆర్ చేసిన రెండు నిమిషాల ప్ర సంగమే దానికి సాక్షమని ఆయన పేర్కొన్నారు. బిజెపిపై కెసిఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు ఉ ందన్నారు. కెసిఆర్ ప్రసంగంలో బిజెపి, బిఆర్ఎస్ లు ఒక్కటేనని మరోసారి రుజువైందన్నారు. బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కెసిఆర్ ఎందు కు నోరు మెదపడం లేదన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

మూడు ముక్కలాటతో మతి భ్రమించింది : కెటిఆర్, హరీష్ రావు, కవితలు ఆడుతున్న మూడుముక్క లాటతో కెసిఆర్‌కు మతి భ్రమించిందని ఆయన ఆరోపించారు. కుటుంబ కొట్లాటలు వేగలేకనే రజతోత్సవ సభ పేరిట కెసిఆర్ హంగామా చేసినా ప్రయోజ నం లేకుండా పోయిందన్నారు. వేదికపై కెసిఆర్, కెటిఆర్ ఫ్లెక్సీలతో అల్లుడు హరీష్, కూతురు కవిత మనసు కి మరోసారి గాయమైందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పా లనలో కెసిఆర్ కుటుంబం దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. దేశ చరిత్రలో అతి తక్కువ కాలంలో ఎక్కువ దోచుకున్న కుటుంబం కెసిఆర్‌దన్నారు. గత ప్రభుత్వ హయంలో తెలంగాణ అన్ని రంగాల్లో విధ్వ ంసం జరిగిందన్నారు. పార్టీ పేరులోంచి తెలంగాణ ప దాన్ని తొలగించిన కెసిఆర్‌కు ఇప్పుడు జన్మభూమిని గుర్తుకు వచ్చిందా అని ఆయన సెటైర్‌లు వేశారు. తె లంగాణ సెంటిమెంట్‌ను వాడుకోవడం కెసిఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి కెసిఆర్‌కు లేదని అన్నారు.

## లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

### ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా జస్టిస్ జగ్జీవన్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, షబ్బీర్ అలీ, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కాగా లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా జస్టిస్ జగ్జీవన్ కుమార్ ఆయా పదవుల్లో ఐదేండ్ల పాటు కొనసాగనున్నారు.

## మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన పందిళ్ళపల్లి గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పందిళ్ళ పల్లి గ్రామానికి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆసుపత్రిని మంజూరు చేయించినందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్లు భట్టి విక్రమార్క దృష్టి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన డిప్యూటీ సీఎం ఆస్పత్రి నిర్మాణానికి 20 లక్షల మంజూరు చేయించారు. మల్లు భట్టి విక్రమార్క కు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తూము సుశీలమ్మకు నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన అమర జీవి తూము ప్రకాష్ రావు సతీమణి సిపిఐ నాయకురాలు రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సోమవారం స్వర్గస్తులైనారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సుశీలమ్మ భౌతికయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. వారి వెంట మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ కార్యదర్శి మరీదు బరకయ్య గ్రామ నాయకులు తూము పురుషోత్తం, పారా వెంకటేశ్వరరావు, మందా నరేందర్, తోటకూర వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## సుశీలమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన అమరజీవి తూము ప్రకాష్ రావు సతీమణి సిపిఐ నాయకురాలు రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సోమవారం పరమవదించారు. ఆమె భౌతికయాన్ని బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుశీల మృతి కుటుంబానికి కాకుండా గ్రామానికి కూడా తీరని లోటు ఆయన బాధపడ్డారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొల్లిబోయిన కొండలరావు మరియు ఆ పార్టీ వివిధ హెూదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు సాయి తరుణ్, పవన్, సుశీలమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మండల బిజెపి మండల కమిటీ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



సంఘటన సంరచన - సంస్థ గత కార్యలశ భాగంగా లచ్చగూడెం గ్రామంలో బూత్ అధ్యక్షులు చింతాల కృష్ణ ఇంటి ఆవరణలో అధ్యక్షుడు కొండ గోపి ఆధ్వర్యంలో చింతకాని మండల బిజెపి పార్టీ మండల కమిటీ కి సంబంధించి సమావేశం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు భూపాల్ పల్లి జిల్లా ఇంచార్జ్ మరియు మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ హాజరు కావడం జరిగింది. వారు కొన్ని గ్రామాల్లో కమిటీ వేయాలని సూచన చేశారు, వారు కార్యకర్తలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మదిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు , సీనియర్ నాయకులు ఇమ్మడి సత్యనారాయణ , అనగాని రామారావు కోరిపల్లి శీను ,చింతల తాతారావు గారు , గోదా మంగయ్య ,బూత్ అధ్యక్షులు దేశినేని గోపాల్ రావు, జిల్లా షేక్ సిద్ధిమియా ,నాగచారి , సత్తెనపల్లి గోపి,పులి ప్రవీణ్ , పగడాల విగ్నేష్ ,హేమంత్ నాగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభద్రతా భావంలో కేసీఆర్..

(మొదటి పేజీ తరువాయి)..



సమయం ఉందనగా తమ ప్రభుత్వం, పాలన, పథకాలపై చర్చించాలని ప్రతిపక్షాలకు సూచించారు. కగార్ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని అన్నారు.పార్టీలో చర్చించిన తర్వాత దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సూచించారు. అలా ఉంటేనే పథకాలు ప్రజలకు చేరువవుతాయని తెలిపారు. ఓపికగా ఉంటేనే పదవులొస్తాయనీ, అందుకు అద్దంకి దయాకరే ప్రత్యక్ష ఉదాహరణని వివరించారు. అలాగాక ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నష్టపోతా రని హెచ్చరించారు. తానింకా ఇరవై ఏండ్లపాటు రాజకీయాల్లో ఉంటానని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అన్ని విషయా ల్లోనూ చట్ట ప్రకారమే నడుచుకు ంటానని తెలిపారు. అవినీతికి పాల్పడిన నేతలను జైలుకు పంపాలంటూ పలువురు కోరుతున్నారని చెప్పారు. అయినా తాను ఆ పని చేయటం లేదని అన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు, అమలు చేసిన పథకాలను ప్రచారం చేసుకోవటంలో వెనుకబడ్డామని ఆయన వాపోయారు. ఈ విషయంలో దూకుడు పెంచాల్సి ఉ ందని చెప్పారు. అధికారుల విషయంలో మరింత సమన్వయం చేసుకుంటూ, సంయమనంతో ముందుకు సాగాల్సి ఉందని అన్నారు. కొందరు అధికారులు సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా, విషయ పరిజ్ఞానం ఉన్నవారినే ప్రోత్సహిస్తున్నామని రేవంత్ వ్యాఖ్యానించారు.

## బోనకల్ నూతన ఎస్సైగా పొదిలి వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సాధారణ బదిలీల్లో భాగంగా బోనకల్ ఎస్సైగా పనిచేస్తున్న కే.మధుబాబు ఖమ్మం కమిష నరేట్‌కు బదిలీ అవ్వగా ఖమ్మం పట్టణంలో ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పొదిలి వెంకన్న బోనకల్ నూతన ఎస్సైగా నియమితులయ్యారని ఖమ్మం కమిషన్ రెడ్డి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు. రాజకీయ చైతన్యం కలిగిన బోనకల్ మండలం కు నూతనం గా ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరిస్తున్న పొదిలి వెంకన్న ఏ మేరకు రాణిస్తారు వేచి చూడాలి.

## వరంగల్ నగర మానవ హక్కుల మండలి అధ్యక్షుడిగా మిర్జా ఉమైర్ ఉల్లా బైగ్ ఎన్నిక

వరంగల్,28ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:






మిర్జా ఉమైర్ ఉల్లా బైగ్‌ని మానవ హక్కుల కౌన్సిల్ ఆఫ్ ఇండియా- కేంద్ర ప్రభుత్వానికి నమోదు అయిన సంస్థ- వరంగల్ నగర అధ్యక్షుడిగా నియమించారు. సమాజ సేవలో ప్రత్యేక ఆసక్తి కలిగిన ఉమైర్, అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి వందలాది మంది ప్రజలకు సేవలందించారు. అధికార లాంఛనాలకతీతంగా, పేదవారికి సహాయం, విద్య, ఆరోగ్య సేవల్లో పాలుపంచుకుంటూ మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పని చేస్తున్నారు. అన్యాయంగా నలుగురికి నష్టం కలిగిన సమయంలో, ఆయన్ని ఆశ్రయించే వారు రోజురోజు కు పెరుగుతున్నారు. ఈ సందర్భంగా మిర్జా ఉమైర్ ఉల్లా బైగ్ మాట్లాడుతూ... సమాజానికి సాయపడటమే నిజమైన సేవ. మానవ హక్కుల పరిరక్షణకు ఇది ఒక గొప్ప వేదిక. నా బాధ్యతను న్యాయంగా, సమర్థంగా నిర్వర్తిస్తాను అని పేర్కొన్నారు. మరింత సమాచారం కొరకు మిర్జా ఉమైర్ ఉల్లా బైగ్ వరంగల్ నగర అధ్యక్షుడు, మానవ హక్కుల కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెల్ 9908157862 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## 71 మందికి పద్మ పురస్కారాల అందజేత

(మొదటి పేజీ తరువాయి)..

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నందమూరి కుటుంబ సభ్యులు, పలువురు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులతో అశోకా హాలు కళకళలాడింది. బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరిస్తుండగా ఆయన సతీమణి వసుంధర, సోదరి నారా భువనేశ్వరి, ఏపీ మంత్రి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, ఎంపీ భరత్, ఆయన సతీమణి తిలకించారు. పురస్కారాలు అందుకున్న వారిలో సినీనటులు శేఖర్ కపూర్, అజిత్ కుమార్ ఉన్నారు. సుజుకి కంపెనీ అధినేత ఒసాము సుజుకి, ప్రముఖ గాయకుడు పంకజ్ ఉదాస్, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం సుశీల్‌కుమార్ మోదీ, ప్రముఖ మలయాళీ రచయిత వాసుదేవన్ నాయర్ దివంగతులైనందువల్ల వారి కుటుంబ సభ్యులు పురస్కారాలను స్వీకరించారు.

## చేనేతలకు ఎల్లవేళలా చేనేత హక్కుల పరిరక్షణ సమితి అండగా ఉంటుంది

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక క్లస్టర్ భవనం లో చేనేత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బొమ్మ నరేందర్ ముఖ్య అతిది గా గూడెల్లి బాలరాజు ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం త్రిఫ్ట్ స్కీం అనర్హుల గురించి, చేనేత కార్మికులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి ఉన్న పథకాల గురించి చర్చించి అర్హులకు లబ్ది చేకూరే విదంగా ప్రయత్నం చేస్తాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## పద్మశాలి కుల సంఘం అధ్యక్షునికి ఘన సన్మానం

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గజం సత్యనారాయణ గారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో గంజి వెంకటేశం కుకుదాల నరసింహ శీను ఏలే దామోదర్ దోర్నాల నర్సింగ్ గంజి కిషోర్ గజం శ్రీకాంత్ పూల మహేష్ అవారి అనిల్ పానుగంటి క్రాంతి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు .